మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

శివాలయం వద్ద వరద నీటితో పూర్తిగా నిండిన పుష్కర ఘాట్లు

బీచుపల్లి వద్ద కృష్ణానది ఉగ్రరూపం ..

- జురాల ప్రాజెక్టు నుండి 45గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- బీచుపల్లి పుణ్యక్షేత్రం వద్ద పుష్కరఘాట్ల వద్దకు చేరిన వరద నీరు
- నది తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసు రెవెన్యూ అధికారులు

ఇటిక్యాల ఆగష్టు 29 ప్రభాతవార్త: మహారాష్ట్ర కర్ణాటక ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా కర్ణాటక ప్రాజెక్టులలో భారీగా వరద నీరు చేరుతుండడంతో జురాల ప్రాజెక్టులోకి వరదనీటిని విడుదల చేస్తుండడంతో జురాల ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో జురాల ప్రాజెక్టు నుండి 45 గేట్లు ఎత్తి దిగువకు 2లక్షల 27 వేల 115 క్యూసెక్కులు వరద నీటిని శ్రీశైలం జలాశయం వైపు అధికారులు విడుదలచేయగా మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రం వద్ద కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది పొడవునా నిండుకుండలా ప్రవహిస్తుంది. అంతేకాక బీచుపల్లి పుణ్యక్షేత్రం వద్ద పుష్కర ఘాట్ వద్ద భక్తులు నదిలో స్నానం చేయరాదని పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులుఅప్రమత్తంగా ఉండాలని గత ఈతగాళ్ళు కూడా భక్తులను లోపలికి వెళ్లనీయరాదని కృష్ణనదికి భారీగా వరదనీరు రావడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు, రెవెన్యూ, అధికారులు సూచిస్తున్నారు.

ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలి...

ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి పుట్టిన ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కోరారు. గురువారం నియోజకవర్గంలోని తిమ్మాజిపేట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రొత్సహించేందుకు అనేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని వివరించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ఆదుకునేందుకు వారిని ప్రొత్సహించేందుకు ప్రభుత్వం నిర్విరామంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. విద్య, ఆర్థిక ప్రయోజకులుగా మారుస్తే... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు శారీరక ధృఢత్వాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, విద్యార్థులతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

త్వరలోనే జడ్చర్లలో సెట్విన్ శిక్షణ కేంద్రం

సెట్విన్ ఛైర్మన్‌తో కలిసి భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 29 ప్రభాతవార్త : జడ్చర్ల కేంద్రంలో త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రకటించారు. గురువారం సెట్విన్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఎండి వేణుగోపాల్‌రావుతో కలిసి సెట్విన్ శిక్షణ కేంద్రానికి భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న పోలేపల్లి సెజ్‌లోని వివిధ కంపెనీలకు నిరుద్యోగులను ఉపాధి కోసం పంపిస్తే వారికి సరైన నైపుణ్యాలు లేవని వారిని చేర్చుకోవడం లేదన్నారు. అందుకే జడ్చర్ల నియోజకవర్గంలో ఒక సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఎంతోమంది నిరుద్యోగులకు లబ్ది చేకూరుతుందని ఆలోచించి తన మిత్రుడు ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, హార్డ్‌వేర్, బ్యూటీషియన్, కటింగ్ అండ్ టైలరింగ్ లాంటి కోర్సులతో పాటు నిరుద్యోగుల ఆసక్తిని బట్టి మరిన్ని కోర్సులను చేర్చి వారికి శిక్షణ అందించడానికి కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే భవనాన్ని సిద్ధం చేసి సెట్విన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట అధికారులు, కౌన్సిలర్ అంజి, నాయకులు పెద్ది వెంకటేష్, సుదర్శన్ ఉన్నారు.

భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే , ఛైర్మన్

ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు

గ్రామ పంచాయతీల వారీగా తయారు చేయాలి

మ్యాపింగ్ నెలాఖరులోగా పూర్తి చేయాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి ఆదేశం

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 29 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ వార్డు వారిగా తయారు చేసే ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని, ఓటరు జాబితాకు సంబంధించిన మ్యాపింగ్‌ను నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్ని జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాలపై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో ఓటరు జాబితా మ్యాపింగ్ 76 శాతం పూర్తయిందని, తక్కిన 24 శాతాన్ని ఈ నెల 31లోపు పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఇందుకు గాను జిల్లా స్థాయిలో ఎలక్షన్ సెల్‌ను ఏర్పాటుచేయాలని, మ్యాపింగ్‌పై ప్రతిరోజు ప్రోగ్రెస్‌ను తనకు పంపించాలని ఆదేశించారు. ఓటరు జాబితా తయారీ ప్రచురణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, వార్డు వారిగా తయారు చేసే ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని, ముఖ్యంగా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే అన్ని సరిచూసుకుని పారదర్శకంగా ఉండేలా ఓటరు జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆమె చెప్పారు. అంతకు ముందు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని, ఓటరు జాబితా మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని, వచ్చేనెల 5 నాటికి పూర్తి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఓటరు జాబితా తయారీ ప్రచురణలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలను వచ్చే నెల 10న నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని, అప్పటివరకు ఎంపిడిఓలు, వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏమైనా మార్పు, చేర్పులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్పెషల్ కలెక్టర్ ముకుందరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి పార్థసారథి, జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, ఇతర అధికారులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

హాజరైన కలెక్టర్ విజయేంద్రబోయి, జిల్లా అధికారులు

ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయొద్దు

డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో ఆసుపత్రికి వస్తే తప్పకుండా రక్త నమూనాలు ఎలిజా పరీక్షలకు పంపించాలి

తప్పనిసరి అయితే తప్ప గర్భిణీలకు సిజేరియన్ చేయొద్దు: జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 29 ప్రభాతవార్త : డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే తప్పకుండా రక్త నమునాలు ఎలిజ పరీక్షలకు పంపిచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం వనపర్తి పట్టణంలోని సుధా నర్సింగ్ హోమ్, సృష్టి హాస్పిటల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స

-మిగతా3లో..

ప్రైవేటు హాస్పిటల్ లో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అర్ధరాత్రి 'హైడ్రా'..?

- 78ఇండ్లను కూల్చివేసిన అధికారులు
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఘటన
- కనీసం సమాచారం ఇవ్వలేదు: బాధితులు
- ఎవరికీ పట్టాలు లేవు : అర్బన్ తహసీల్దార్
- తప్పడు పట్టాలు ఇచ్చినవారిపై చర్యలు తీసుకోండి: మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్

బాధితులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 29, ప్రభాతవార్త : హైడ్రా కదలికలు పాలమూరుకు దాకా పాకాయా..అక్రమ నిర్మాణాలు, చెరువులను కబ్జాచేసి నిర్మించిన ఆక్రమణదారులపై కొరడా ఝుళిపించనున్నారా అంటే అవుననే అంటున్నారు స్థానికులు..

వివరాల్లోకి వెళ్తే..బుధవారం అర్ధరాత్రి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రలోని సర్వే నెంబర్ 523లోని ప్రభుత్వం భూమిలో అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్నారంటూ మహబూబ్‌నగర్ రెవెన్యు, పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఒక్కొక్కటిగా నేలమట్టం చేశారు. ఇలా మొత్తం 78 ఇండ్లపై బొల్డోజర్లను పంపించి నేలమట్టం చేశారు. అర్ధరాత్రి సమారు 2గంటల నుంచి తెల్లవారుజామువరకు ప్రొక్లేయిన్ల సాయంతో పూర్తిగా కూల్చివేశారు. అందులో కొన్ని పూర్తిగా నిర్మాణం చేసి ఉండగా మరొకొన్ని వివిధ దశల్లో ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే ఇదే స్థలంలో గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కిందరికి పట్టాలు ఇవ్వగా వాటిని బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొని మరికొంత మందికి పట్టాలిచ్చారు. అయితే ఇదే జాగాలో కొంత మంది దొంగ పట్టాలు సృష్టించి ఇండ్లను నిర్మించుకున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం బాధితులు కూల్చివేసిన ఇండ్ల వద్ద ఆందోళన నిర్వహించారు. తమకు కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని ఇంట్లో పడుకున్న వారిని లేపి మరీ బయటకు పిలిచి ఇండ్లను కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పట్టాలున్నాయని అయినా అధికారులు నోటీసులు కూవా ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ప్రశ్నించారు.

ఎవరికీ పట్టాలు లేవు: తహసీల్దార్

అనంతరం మీడియా సమావేశంలో అర్బన్ తాసిల్దార్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ సర్వే నెంబర్ 523లో 83ఎకరాల 23గుంటల ప్రభుత్వం భూమి ఉన్నదని, అందులో ఇతర ప్రభుత్వ అవసరాలకు కేటాయించగా 3ఎకరాల 30గుంటల భూమి అందుబాటులో ఉండేదని పేర్కొన్నారు. ఇప్పటికే ఆ జాగాలో కొంతమంది ఆక్రమించి ఇండ్లు కట్టుకుంటున్నారని మాకు సమాచారం అందిందని తెలిపారు. కొంత మంది తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసుకొని తాళాలు వేసుకున్నారని, అయితే ఎవరు అక్కడ నివాసం ఉండడం లేదని అందువల్లే మున్సిపల్, పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి కూల్చివేసినట్లు వివరించారు. ఇప్పటికే అక్రమంగా నిర్మించిన వాటిపై కూడా చర్యలు ఉంటాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికే కూల్చిన ఇండ్లలో ఎవరికీ పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదని తెలిపారు. తాము కూలగొట్టిన 70ఇండ్లకు సంబంధించి ఎవరికీ పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు.

వికలాంగులు, అంధుల ఇండ్లనూ వదల్లేదు

తప్పుడు పట్టాలు ఇచ్చిన వారి మీద చర్యలు తీసుకోండి : మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

సర్వే నం 523లో అర్ధరాత్రి వచ్చి ఇండ్లు కూలగొడితే పేదలు ఏడ ఉంటారో అని ఆలోచన కూడా చేయలేదని ఇండ్లు కూలగొట్టిన పేదలకు ఉండేందుకు వసతులు కల్పించాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం బాధితులతో మాట్లాడి కూలగొట్టిన ఇండ్లను పరిశీలించారు. పేదలకు ప్రభుత్వం న్యాయం చేయాలని, కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. దొంగ పట్టాలు ఉంటే వీళ్లకు ఇచ్చిన వాళ్ళమీద కేసులు పెట్టండని, పేదలకు అన్యాయం చేయవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోతే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే కూలగొట్టిన చోట ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని బాధితులకు భరోసానిచ్చారు.

కూల్చివేసిన ఇండ్లు

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల

ఎన్నికలకు సిద్ధం చేయాలి

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 29 ప్రభాతవార్త : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టరన ఆదర్శ్ సురభి పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర ఉన్నికల కమిషనర్ సి.పార్థ సారథి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు పంచాయతి అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఓటరు జాబితా , పోలింగ్ స్టేషన్లు, ఎన్నికల సిబ్బందిని పకడ్బందీగా ఏర్పాటు చేసుకుంటే ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు. రిజర్వేషన్ల కేటాయింపు పూర్తి అవ్వగానే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని అందువల్ల అందుకు అవసరమైన కసరత్తు పకడ్బందీగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్లను సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీ రాజ్ అధికారులను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అసెంబ్లీ ఓటరు జాబితా గ్రామ పంచాయతీల వారిగా, వార్డుల వారీగా తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇందుకు ముందుగా మ్యాపింగ్ చేసుకొని గ్రామంలోని ఓటర్లు అందరూ వారి వార్డుల వారీగా ఉండేవిధంగా చేసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీ, బి.ఎల్.ఒ ల సహకారంతో జాబితా సిద్ధం చేయాలని, పోలింగ్ స్టేషన్ లను గుర్తించి వాటికి అవసరమైన మౌలిక వసతులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించడం జరుగుతుందని, ఎన్నికలను నిష్పాక్షికంగా సజావుగా పూర్తి చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ డిపిఓ రమణ మూర్తి, జడ్పి సీఈఓ యాదయ్య, పిడి డిఆర్డిఏపి ఉమాదేవి, డిఎల్‌పిఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి:కలెక్టర్

గద్వాల, ఆగష్టు 29 ప్రభాతవార్త : చిన్నతనం నుంచే విద్యాతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని హాకీ దిగ్గజం స్వర్గీయ మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రొత్సహించాలని సూచించారు. క్రీడలలో పాల్గొనడం విద్యార్థులకు శారీరక , మానసిక ఆరోగ్యం దృఢంగా ఉండేందుకు సహకరిస్తుందని, అలాగే క్రీడలు రోజువారీ జీవితంలో భాగంగా ఉండాలని అన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత హాకీ వంటి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. 1928,1932,1936 ఒలింపిక్స్ లో స్వర్ణ పథకాలు గెలిచిన ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. అంతేకాకుండా క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రొఫెషనల్ ప్లేయర్స్ గా ఎదిగి, ఒలింపిక్స్ కు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. వాకర్స్ అసోసియేషన్ ఫిజికల్ ఫిట్ నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. తదుపరి క్రీడలలో విజేతలైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్లను, అంతర్జాతీయ స్థాయిలో టైక్వాండో మాస్టర్ కోర్సులో గోల్డ్ మెడల్ సాధించిన శ్రీహరి, రాష్ట్ర స్థాయి స్వర్ణ పథక విజేతలను సన్మానించారు. ముగింపులో క్రీడా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి బి.ఎస్ ఆనంద్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్లు, పి.ఈ.టి లు, విద్యార్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దినోత్సవం సందర్భంగా ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

రహదారి రక్తసిక్తం..

భూత్పూర్ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న డీసీఎంను ఢీకొన్న కారు..

- నలుగురు మృతి, మరో నలుగురికి తీవ్రగాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం..

- తిరుపతి నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా ఘటన..

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారిని ఆటోలో ఎక్కిస్తున్న దృశ్యం

భూత్పూర్,ఆగష్టు 29,ప్రభాతవార్త : గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం తాటికొండ స్టేజి వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రొడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రగాయాల పాలైన విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే హైదరాబాద్‌లోని సైదాబాద్‌కు చెందిన ఓ కుటుంబం తిరుపతి వెంకన్న దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో గురువారం ఉదయం భూత్పూర్ మండలం తాటికొండ స్టేజి వద్ద జాతీయ రహదారి-44పై ఆగి ఉన్న ఎంఎ-40వై-9758నెంబరు గల డీసీఎంను టీఎస్ 07హెచ్‌ఎక్స్ 5399నెంబరు గల కారు వెనకవైపు నుంచి ఢీకొట్టి కారు ఏకంగా డీసీఎంలోకి దూసుకెళ్లింది. దీంతో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఉర్సుల వెంకటరమణారావు, ఉర్సుల కెంపురావు, ఉర్సుల సువర్ణలక్ష్మి, ఆవుల అంబిక, ఆవుల శ్రీయఅగస్త్య, ఆవుల అక్షిత, గోనె వెంకటరమణలు ప్రయాణిస్తున్నారు. కారు డీసీఎంలోకి దూసుకువెళ్లడంతో కారులో ఉన్న కారు డ్రైవరు అశోక్(48), ఉర్సుల కెంపురావు(75), గోనె వెంకటరమణ(43)లు రక్తమడుగులో అక్కడికక్కడే మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆవుల శ్రీయ అగస్త్య(17)అనే యువకుడు ఆసుపత్రిలో మృతి చెందాడు. విషయం తెల్సుకున్న భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని డీసీఎం కింద ఇరుక్కు పోయిన నుజ్జయిన కారును క్రేన్ సహాయంతో వెలికి తీసి మృతదేహాలను మహబూబ్‌నగర్ మార్చురీకి తరలించారు. గాయపడిన వారిలో ఇరువురి పరిస్థితి విషమంగా ఉందని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. మృతుని సమీప బంధువు బజ్జి రాంకుమార్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

చికిత్సపొందుతున్న క్షతగాత్రులు

డెంగీ డేంజర్ బెల్స్ మోగిస్తుంది

ఇంటింటి సర్వే చేస్తూ స్ప్రే పిచికారి చేస్తున్న వైద్య సిబ్బంది

ఉట్కూర్,ఆగష్టు 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో గురువారం డెంగ్యూ పాజిటివ్ నమోదైన కారణంగా గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సౌభాగ్యలక్ష్మి, థిస్ జిల్లా మలేరియా ఇంఛార్జి అధికారి డా. రాఘవేందర్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయిరాం ఆదేశానుసారం మల్లేపల్లి గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటిలో చుట్టు పక్కల 52 ఇండ్లలో ఫైరేత్రం స్ప్రే, ఏఎల్ఓ హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంఛార్జి వైద్యాధికారి డా. భవాని, ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్‌కుమార్, పర్యవేక్షకులు నరసింహులు, ఆరోగ్య కార్యకర్త మహేశ్వరి, ఆశా కార్యకర్త సుష్మిత పాల్గొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రతి వారము డ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయటం వల్ల ఈ దోమకాటు నుండి నివారణ చేయవచ్చని అపరిశుభ్ర పరిసరాలే వ్యాధులు ప్రబలడానికి మార్గాలని ఈ సందర్భంగా ఆరోగ్య విద్య అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైరెత్వం స్ప్రే చేయించడానికి జిల్లాలోని రాపిగ్ రెస్పాన్స్ టీం పర్యవేక్షకుడు శంకర్ హాజరయ్యారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

కోయిల్‌కొండ,ఆగష్టు 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని అంకిళ్ల గ్రామంలో గురువారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గుంజు స్వచ్ఛంద సేవ సంస్థ మండల అధ్యక్షుడు పెరికివీడు రమేష్ ఆధ్వర్యంలో బ్యాగులను పంపిణీ చేశారు. బ్యాగులతో పాటు పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుంజు మండల స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పెరికివీడు రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు విద్యార్థులు విద్యా రంగంలో పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. గుంజు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఆదుకోవడానికి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ మండల ప్రధాన కార్యదర్శి అంకిళ్ల సంపత్‌కుమార్, కృష్ణయ్య, వెంకటేష్‌గౌడ్, శేఖర్, గోపి, గోవిందు, గోవర్ధన్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ ధర్నా

అమరచింత ఆగష్టు 29 ప్రభాతవార్త : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కేంద్రంలోని సమస్యలను పరిష్కరించాలని గురువారం ఆయన మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ నాయకులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కుతుబ్ మాట్లాడుతూ ఒకటో వార్డు షాదిఖాన పక్కన ఉన్న మురుగునీటిని తొలగించాలని అక్కడ ప్రత్యేక కాలువను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త బస్టాండులో మహిళలకు మరుగుదొడ్లు మూత్రశాలలు నిర్మించాలని ప్రధాన రహదారుల వెంట ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూడో వార్డులోని కాళికాదేవి గుడి ముందు నిల్వ ఉన్న మురికి నీటిని పక్కన ఉన్న మురికి నీటిని డ్రైనేజీ కి కలపాలని డిమాండ్ చేశారు నాలుగో వార్డులో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని పట్టణంలోని వీధి దీపాలు కొత్తవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మార్కింగ్ అనురాగ్ మహబూబ్ ,వరుణ్ ,ముస్తాఫా ,అక్షయ్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఏఐవైఎఫ్ ధర్నా

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

అమరచింతలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

అమరచింత ఆగష్టు 29 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికలలో బిజెపి విజయానికి కార్యకర్తలు సైనికుల పని చేయాలని బిజెపి నాయకులు కర్ని స్వామి, బలరాం రెడ్డి కార్యకర్తలను కోరారు. గరువారం అమరచింతలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి కార్యకర్తలు ప్రతి గడపకు తీసుకెళ్లాలని వారు కార్యకర్తలను కోరారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యర్తలు కలిసికట్టుగా భారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆయన కార్యకర్తలను కోరారు. బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి బూతుల్లో భారీగా సభ్యత్వం చేయడం వల్ల బిజెపి పార్టీకి విజయం సాధించే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరాల నారాయణ , మల్లారెడ్డి, కురువ హరీష్, సిద్ధిరాములు, రాకేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ సిఐ, ఎస్సై ఔదార్యం...

ఆత్మకూర్ ఆగష్టు 29 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రదాన రహదారిపై గుంతల మాయం కావడంతో ప్రయాణికులు ఇక్కట్లు దృష్టిలో ఉంచుకొని ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఎస్సై నరేందర్లు ఔదార్యం చూపించి రోడ్డు మరమ్మత్తు పనులను చేయించారు. గడిచిన 15 రోజులుగా వర్షాలకు గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ ఇన్ గేట్ వరకు రోడ్డు గుంతల మయంగా తయారు కావడంతో ప్రతినిత్యం వందలాదిమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనాదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సొంత నిధులతో ఎస్సై, సిఐలు రోడ్డు పనులు మరమ్మత్తులు చేయించడం పట్ల పట్టణ ప్రజల సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ముందు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న బాలిక అదుపుతప్పి కింద పడడంతో సీఐ శివకుమార్ తక్షణమే స్పందించి దాదాపు 80 టిప్పులకు పైగానే మొర్రం తరలించి బుల్డోజర్ తో మరమ్మత్తులు చేపట్టారు. పోలీసులు అంటే తమకేమీ వస్తుందని ఉద్దేశంతో పనిచేస్తున్న ఈ రోజుల్లో ఆత్మకూరు సిఐ,ఎస్ఐలు తమ సొంత నిధులను విచ్చించి ప్రయాణికుల సౌకర్యార్థం రోడ్డు మరమ్మత్తు పనులు చేయించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖుల సైతం సంతోషం వ్యక్తం చేశారు.

పోలీస్ స్టేషన్ ముందు రోడ్డు పనులను చేయిస్తున్న సిఐ ఎస్సై

డిప్యూటీ ఈ ఓ, ఎంఈఓ ప్రమోషన్లు ఇవ్వాలి

పెబ్బేర్ ఆగష్టు 29 ప్రభాతవార్త : తపస్ పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం పెబ్బేర్ శ్రీరంగపూర్ ఉమ్మడి మండలంలోని వివిధ ఉన్నత ప్రాథమిక ప్రాథమికొన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ సుదర్శన్ మల్లేష్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ సతీష్ కుమార్ మండల కార్యదర్శి సురేందర్ తదితర తపస్ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్ ను క్లియర్ చేసి డిప్యూటీ ఈఓ, ఎంఈఓ జూనియర్ లెక్చరర్ డైట్ లెక్చరర్ ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 5 డిఏ లతో పాటు పిఆర్సినీ వెంటనే అమలు చేయాలని కేబీజీవీ ఎస్ఎస్ఎ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తూ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని బెడ్ చేసిన ఎస్జిటి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా అవకాశం కల్పించాలని మోడల్ స్కూల్ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 29 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి టెకవందో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తెప్పశ్రీను ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెప్పశ్రీను మాట్లాడుతూ భారత హాకీ ఇంద్రజాల నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పి దేశాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన ఘనత ధ్యాన్‌చంద్‌కు దక్కిందన్నారు. ఓలంపిక్స్‌లో దేశానికి మూడు బంగారు పథకాలను సాధించారని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులందరు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. జిల్లా పరిషత్ పాఠశాల నుంచి అంబేద్కర్ కూడలి వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు ధ్యాన్‌చంద్ చరిత్ర పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ ఎ.రవికుమార్, సభ్యులు మల్లేష్, వెంకటస్వామి, అశోక్, శేఖర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్‌లో ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

కల్వకుర్తిలో... కల్వకుర్తి పట్టణంలో పుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా భారత దేశ ప్రముఖ హాకి క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ సబ్ జూనియర్ పుట్ బాల్ బాలికల టోర్నమెంట్‌కు వెళ్లే జట్టును గత పది రోజులుగా కల్వకుర్తి పట్టణంలోని స్టేడియంలో శిక్షణ ఇవ్వస్తున్నట్లు హెడ్‌కోచ్ నాగరాజు పేర్కొన్నారు. పుట్‌బాల్ జట్టు క్రీడాకారుణిలతో, కల్వకుర్తి పుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ పేరిట కేక్‌ను కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి బాలికలు హాజరయ్యారని, శిక్షణ పూర్తి చేసుకొని నేషనల్ పోటీలకు హాజరయ్యే బాలికల జట్టును కల్వకుర్తి పుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రాములు, రాజేందర్, విజయ్‌భాస్కర్, సదానందంగౌడ్, మోహన్‌కుమార్, వెంకటేష్, రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి పట్టణంలో పుట్‌బాల్ బాలికల జట్టుతో కలిసి ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

కల్వకుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, అదే విధంగా ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తీసుకున్న రైతులందరికి వెంటనే రుణమాఫీ చేయాలని అదే విధంగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ప్రభుత్వాన్ని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆగస్టు 15 వరకు మూడు విడతలుగా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేశామని, చెప్పనప్పటికి ఇంకా 50 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని, రూపాయి కూడా రుణమాఫీ కాలేదని, రూ.2లక్షలకు పైగా ఉంటే మిగిలిన డబ్బులను చెల్లించుకొని రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా రైతులతో కలిసి ప్రభుత్వంపై పోరాడుతామని, అదే విధంగా రైతు భరోసా పథకం ద్వారా రైతులకు పంట సహాయం ఎకరాకు రూ.15వేలు ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ప్రభుత్వం వర్షాకాలం ముగిసినప్పటికి సన్న, చిన్న కారు రైతులు తీవ్రంగా ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. పెట్టుబడుల వారి వద్ద రూ.3లకు మిత్తికి అప్పులు తీసుకొని పంటలు సాగు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏపీ మల్లయ్య, చిలుక బాల్‌రెడ్డి, పరుశరాములు, భీమయ్య, బాలయ్య, కిశోర్, తిరుపతయ్య, యాదయ్య, కృష్ణయ్య, పాండు, వాసుదేవ్, పర్వతాలు, శ్రీశైలం, భీరయ్య తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న నాయకులు

బేషరత్తుగా రుణమాఫీ వర్తింప చేయాలి సిపిఎం ధర్నా

ఆత్మకూర్ ఆగష్టు 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఎలాంటి షరతులు లేకుండా బేషరత్తుగా రూ2 లక్షలు రుణమాఫీ అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రోజు రైతు లకు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలంటూ ఆత్మకూరు పట్టణంలోని ఎస్బిఐ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కెందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా పేరిట నాటకాలు ఆడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రస్తుత వరాకాలం సీజన్‌కు సంబంధించి ఇప్పటికే రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా రైతులను నట్టేట ముంచుతున్నాడని అంతేకాకుండా 2 లక్షల రుణమాఫీ వర్తింపచేసేందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికి నిధులు విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులు వ్యవసాయ పనులు కొనసాగిస్తున్న నేపథ్యంలో రుణమాఫీ నిధుల కోసం ప్రతినిత్యం ఆయా బ్యాంకు కార్యాలయాల ముందు రైతులు పడిగాపుకాస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి చర్చలు లేకుండా రైతు పట్టా పాసు బుక్కు ఆధారంగానే రూపాయలు రెండు లక్షలు మాఫీ చేయాలని తక్షణమే వర్షాకాలం సీజన్ కు సంబంధించి పంట రుణాలను కొత్తగా చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతులను గందరగోళానికి గురి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆగష్టు 30 లోపుగా రుణమాఫీ వర్తింపజేయని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటన్న, అశోక్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరులోని బ్యాంకు కార్యాలయం ముందు సిపిఎం నాయకులు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

రుణమాఫీ కానీ రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయాలి

అమరచింత ఆగష్టు 29 ప్రభాతవార్త : అమరచింత మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయాలని రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా యూనియన్ బ్యాంకు ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి గోపి మండల నాయకులు వెంకటేష్, రమేష్, అజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫోస్టులో రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణామఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ రైతులకు 18వేల కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేయడం ఇంకా 12 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీకి పెండింగ్ ఉన్నాయి. కావున ఇప్పటికి చేసినా రుణమాఫీ లిస్టులో లేని రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అగ్రికల్చర్ ఆఫీస్ యూనియన్ బ్యాంక్ సిబ్బంది రైతులను షరతులో ఇబ్బంది పెట్టకుండా చూడాలని కోరారు. అమరచింత యూనియన్ బ్యాంకులు 7800 అకౌంట్లో రైతుల పేర్లు రుణమాఫీ కోసం పంపిస్తే ఇప్పటికి 3000 అకౌంట్లో రైతులకు మాత్రమే రుణమాఫీ వచ్చింది. ఇంకా దాదాపు 4800 అకౌంట్లో రైతులకు రుణమాఫీ కాలేదు వెంటనే రైతులకు బడ్జెట్ విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్, రాఘవేంద్ర, తిరుమలి, శ్రీను, విమనేల్, శ్రీను, వెంకటేష్, జాంగీర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు ముందు సిపిఎం ధర్నా

అంటువ్యాధులు, విషజ్వరాల నుండి ప్రజలను రక్షించాలి

తెలంగాణ ఉద్యమకారుడు వెంకటన్న గౌడ్

పెబ్బేర్ ఆగష్టు 29 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని అందువల్ల తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, చికెన్ గునియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విషజ్వరాల బారినపడి ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించవలసిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ ఆసపత్రులలో మందుల, డాక్టర్ల, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీహెచ్‌సి సెంటర్లో 24 గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో వైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచార వైద్య బృందాల ద్వారా ప్రజలందరికి వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని గ్రామాలకు పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అన్ని జిల్లాకేంద్రాలలోని ఆస్పత్రులలో, పిహెచ్‌సి సెంటర్లలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. డెంగ్యూ వ్యాధి వల్ల మృతి చెందిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్-గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చెరువు, కుంటలను కాపాడాలి..ఆక్రమణలను అడ్డుకోవాలి

జడ్చర్ల రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల డిమాండ్

జడ్చర్ల,ఆగష్టు 29 ప్రభాతవార్త : జడ్చర్ల నియోజకవర్గంలోని చెరువులను, కుంటలను కాపాడాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జడ్చర్ల మున్సిపల్ పరిధిలో ఉన్న 6 చెరువు కుంటలను కాపాడాలని అంబేద్కర్ కళాభవన్‌లో తెలుగు సత్తయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు సీనియర్ సిటిజన్స్ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. జల వనరుల సంరక్షణ గురించి విస్తృతంగా మాట్లాడడం జరిగింది.నల్లకుంట, మురుగోనుకుంట, నల్లచెరువు, ఊరకుంట, బండమీదిపల్లి, తూముకుంటలను కాపాడాలని జడ్చర్ల పట్టణానికి రాబోయే కాలంలో నీటి ఎద్దడి తీవ్రతరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల బాదేపల్లి ప్రాంతాల్లో ఉన్న చెరువులు, కుంటలు దాదాపు 90 శాతం ఆక్రమణకు గురయ్యాయని సభ్యులు అభిప్రాయపడ్డారు. సిఎం బఫర్‌జోన్ నాళాలు, బొందలగడ్డలు 10శాతం ల్యాండ్స్ ఇవన్ని అధికారులు, రాజకీయ నాయకుల తోడ్పాటుతోనే దీనంతటికి కారణమైందని ప్రజలు బలంగా నమ్ముతున్నారని వీటిని అరికట్టాలంటే ప్రజలు బలంగా ముందుకు రావాలని ప్రజాసంఘాలు కలిసికట్టుగా పని చేయాలని కాలనీవాసులు అక్కడ చైతన్యం కావాలని గతంలో ఊరు చెరువును అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించినట్లే ఇప్పుడు కూడా అధికారులు నల్లకుంట చెరువును, ఇతర చెరువులను సందర్శించి నిజనిజాలు నిగ్గు తేల్చాలని అక్రమ కట్టడాలను ఆపివేయాలని అభిప్రాయపడ్డారు. నల్లకుంట చెరువులో ఉన్నటువంటి అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగు సత్తయ్య, ఎన్.యాదగిరి, ఉమాశంకర్, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, భాగీ కృష్ణయ్య, నడిమింటి శ్రీనివాసులు, బూరుగుపల్లి కృష్ణయాదవ్, చాంద్‌ఖాన్, వడ్లని శేఖర్, ఆకుల వెంకటేష్, రమేష్‌నాయక్, లోకేష్ నాయక్, భీమ్‌రాజ్, బురెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య, రాజేందర్, శ్రీనివాసులు, శేఖర్ పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు, నాయకులు

వైద్యానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణానికి చెందిన గోరటి భారతమ్మ కిడ్ని, గుండె సంబంధించిన వ్యాధులతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. భారతమ్మ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు గురువారం బాధితురాలిని పరామర్శించి ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధితురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మిత్ర ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, సభ్యులు తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

అమరచింత ఆగష్టు 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ బి రమేష్‌రెడ్డి,మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి అన్నారు.అమరచింత మండలానికి 15 మంది లబ్ధిదారుల కు మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికి రైతు రుణమాఫీ చేయాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం నిరసన

గద్వాల , ఆగష్టు 29 ప్రభాతవార్త: అర్హులైన వారందరికి రైతు రుణమాఫీ వర్తింపచేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. రైతు భరోసా నిధులు వెంటనే జమ చేయాలని, రైతులందరికి క్రాప్ లోన్లు వెంటనే ఇవ్వాలని నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేస్తూ సిపియం రాష్ట్ర కమిటీపిలుపులో భాగంగా గద్వాల తా

బాలల చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులతో మాట్లాడుతున్న చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ అధికారి శివ

ఇటిక్యాల ఆగష్టు29 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రవల్లి ఆర్ గార్లపాడు గ్రామాలలోని పాఠశాలల్లో విద్యార్థులకు బాలల హక్కులపై మహిళ శిశు సంక్షేమ శాక జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ అధికారి శివ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం పిల్లల హక్కు అని వారు అందరూ కూడా స్వేచ్ఛా వాతావరణంలో పెరగాలని విద్యార్థులకు వివరిస్తూ చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. ఆడపిల్లలపై సోదరాభావంతో ఉండాలని సూచించారు. బాలలు లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2012 గురించి వివరిస్తూ లైంగిక వేదింపుల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం రూపొందించారని ఈ చట్టంలో బాలబాలికలకు సమానమైన రక్షణ లభిస్తుందని, ఇటీవల కాలంలో ప్రతి చోట ఎదురవుతున్న సమస్య లైంగిక వేధింపులు, కుటుంబ సభ్యులు, ఇతర వ్యక్తుల చేతుల్లో బాలలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని గుర్తు చేశారు.బాలలు ఎవరి నుంచైనా వేధింపులకు గురవుతున్నారని గుర్తు చేశారు. బాలలు ఎవరి నుంచైనా గురి అయినట్లయితే వెంటనే 100 లేదా 1098 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా చిన్న వయసులోనే పెళ్లిలు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు, అయితే బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే గ్రామంలో ఉండే బాలల పరిరక్షణ కమిటీ కి లేదా డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సామాజిక మాధ్యమాల వల్ల చెడు అలవాట్లకు అలవాటు అయ్యే అవకాశం ఉందని అందుకు బాలలు అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్ లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య ఉపాధ్యాయులు, నాగ కార్తీక్, గురుమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గద్వాల,ఆగష్టు 29ప్రభాతవార్త: పేదింటి ఆడపడుచులకు సిఎం రేవంత్‌రెడ్డి అండగా నిలిచాడని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్దకల్ మండలం కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీచేశారు.మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 243 మంది ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను గత ఎన్నికల్లో ఆశీర్వదించి మరొక్కసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల తర్వాత కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, పేద ఇంటిఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.కొందరు కళ్యాణలక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారన్నారు. అలాంటివి ఏమీ లేవు ప్రతి ఒక్కరు కళ్యాణలక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలి. ప్రతి ఒక్క మహిళకు ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి షాదీముబారక్, చెక్కులను అందిస్తామని అన్నారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు పటేల్ , ప్రభాకర్ రెడ్డి, సత్యం రెడ్డి, సీతారాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, విక్రమ్, సింహారెడ్డి, చక్రధర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు, నాయకులు అజయ్, తూంకృష్ణరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రమేశ్ రెడ్డి, వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, భరత్ రెడ్డి, నారాయణ,సవారన్న,శివరాంరెడ్డి,యాకోబు, ఆంజనేయులు, పురుషోత్తం రెడ్డి, జీవన్‌రెడ్డి, జయరాం , ప్రతాప్, ఎల్లప్ప, శివారెడ్డి, నరేందర్,మధు నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, శేషాద్రి నాయుడు, రంజిత్, మహేశ్, ప్రవీణ్, వీరేశ్, తిమ్మారెడ్డి, నర్సింహులు, శివ, బద్రి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

గురుకులాల్లో మౌళిక వసతులకు ప్రత్యేక చొరవ చూపాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 29 ప్రభాతవార్త: గురుకుల పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ చాంబర్ లో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల నిర్వహణ, మౌళిక సదుపాయాల కల్పనపై ఎస్సీ గురుకులాల పాఠశాలల అద్దె భవనాల యజమానులు, సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల నిర్వహణ,మౌళిక సదుపాయాల కల్పనపై గురుకుల పాఠశాలల సంక్షేమ అభివృద్ధి అధికారుల తో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి జిల్లా స్థాయి అధికారులు అకస్మిక తనిఖీలు నిర్వహిస్తుంటారన్నారు. జిల్లా అధికారులందరు నెలలో ఒక రోజు రాత్రి బస కూడా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు బోధన ప్రమాణాలు కూడా పెంపొందించాలన్నారు.ప్రతి విద్యార్థి ఆరోగ్యంతో పాటు ఆహారం, చదువుపై అధికారులు, ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్దలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకులాల్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని, అదే విధంగా విద్యార్థులసంఖ్యను దృష్టిలో పెట్టుకొనిమరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని కలెక్టర్ భవనాల యజమానులు, అధికారులకు సూచించారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటిఅసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు మంచి సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, ఎస్సీ గురుకులాల డీసీఓ, జిల్లా షెడ్యూల్‌కులాల అభివృద్ధి అధికారి రామ్‌లాల్, డీఈఓ గోవిందరాజులు, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్,అద్దె భవనాల యజమానులు పాల్గొన్నారు.

క్రీడలతో బంగారు భవిష్యత్తు : మాజీ ఎమ్మెల్యే

క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మక్తల్,ఆగష్టు 29 ప్రభాతవార్త: ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థి దశలో క్రీడలలో విశేషంగా రాణించడం ద్వారా భవిష్యత్తు బంగారుమయంగా మారుతుందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడార్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని మినిస్టేడియం గ్రౌండ్ నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా క్రీడాకారులు ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఇటీవల జాతీయస్థాయి క్రీడలలో రాణించిన క్రీడాకా రులతో పాటు క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఈటీలు అమ్రేష్, రమేష్, దామోదర్, మంజుల విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నిలో: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మక్తల్ మండలంలోని కర్నిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో క్రీడా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల గుండా క్రీడల ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిహెచ్ఎం వెంకటయ్యగౌడ్, పిడి బి.రూప, ఉపాధ్యాయులు ఎల్లప్ప,నరేష్, నర్సప్ప,మీరా, ప్రియాంక, కృష్ణవేణి, పున్నమ్మ, శిరీష, తిరుమల, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పత్తిపంటలో పురుగులను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

బిజినపల్లి,ఆగష్టు 29 ప్రభాతవార్త : పత్తి పంట సాగు చేసిన రైతన్నలు సస్యరక్షణ చర్యలు చేపట్టి పంట దిగుబడిని కాపాడుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి సూచించారు. మండలంలోని మంగనూరు గుడ్లనర్వ కొమ్మెర గ్రామాల్లో పత్తిపంట సాగును గురువారం శాస్త్రవేత్తల బృందంతో పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాలో పత్తి పంట కాయలు ఏర్పడే దశలో (85 నుంచి 90 రోజుల) ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల తర్వాత మధ్యలో ఉష్ణోగ్రతలు పెరగడం, గాలిలో తేమ శాతం అధికంగా ఉండడం వలన రసం పీల్చే పురుగులైన పేనుబంక, పిండినల్లి, పచ్చదోమ ప్రత్యేకంగా తామర పురుగులు వాటి వల్ల వ్యాపించే తలమాడు తెగులు ఉధృతి అధికంగా ఉందన్నారు. దీనివల్ల ఆకులు పసుపు పచ్చగా మారి కప్పులా ముడుచుకుపోవడం తర్వాత ఎర్రగా మారడం లాంటివి గమనించవచ్చు. దీని నివారణకు ఎసిటమిప్రిడ్ 50 గ్రా/ ఎకరం లేదా ఫ్లోనికమిడ్ 80 గ్రాములు లేదా ఫిప్రోనిల్+ఇమిడా క్లోప్రిడ్ (ప్రోలీస్) 50 గ్రాములు ఎకరంతో మార్చి మార్చి ఉధృతిని బట్టి పిచికారి చేయలన్నారు. అదేవిధంగా వాతావరణంలో తేమశాతం అధికంగా ఉండడం వల్ల కాయ కుళ్ళు అనేది రైతు పొలాల్లో గమనించడం జరిగింది. కావున రైతులంతా వెంటనే పొలాల్లో తేమ ఎక్కువగా ఉండడం గమనిస్తే కాపర్ ఆక్సి క్లోరైడ్ 600 గ్రాములు, ఆజాక్సీస్ట్రోబిన్+డిఫైన్ కొనజోల్ (అమిస్టార్) 200 మి.లీ. ఎకరంలో రెండుసార్లు వారం రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

విద్యార్థులు పట్టుదల, అంకిత భావంతో చదవాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల,ఆగష్టు29 ప్రభాతవార్త: విద్యార్థులు సమాజంలో ఉన్నతంగా ఎదగాలంటే ప్రేరణ, పట్టుదల అంకితభావంతో చదువుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంఎల్ఏ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం తెలుగు భాష దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైన సరస్వతి చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులలో ఉత్తేజం నింపేలా పలు సూచనలుచేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎంఎల్‌డి స్టూడెంట్స్ వాయిస్ కాలేజ్ మ్యాగజైనన్‌ను జాతీయ స్థాయి అంతర్జాల అన్‌లైన్ క్విజ్ పోటీ, స్పార్క్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.అనంతరంజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడు ప్రేరణతో పటుదలతో ముందుకు సాగాలని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అన్నారు. విద్యార్థులలోని సృజనాత్మకతను గుర్తించి వారిని ఉత్తేజపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. నెలలో రెండుసార్లు కాలేజీకి వస్తానని, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై పోటీ పరీక్షలకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇస్తానన్నారు. యుపిఎస్సి, టిజిఎస్‌పిసి లాంటి పోటీ పరీక్షలకు బేసిక్స్ నేర్చుకోవడంతో పాటు ఆత్మవిశ్వాసంతో పట్టుదలతో చదవాలని విద్యార్థులకు సూచించారు. యుపిఎస్సి పరీక్ష పై పూర్తి వివరాలు తెలియజేస్తూ సమాజంసేవ చేయాలని దృక్పథం తో విద్యార్థులు ప్రిపేర్ అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.కాలందర్ భాష, వైస్ ప్రిన్సిపాల్ చంద్ర మోహన్, ఇంగ్లీష్ రిటైర్డు లెక్చరర్ కృష్ణమూర్తి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో రెడ్ల అభివృద్ధికి కృషి

■ ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి

రెడ్డి సేవా సమితి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ఉప్పునుంతల,ఆగష్టు29 ప్రభాతవార్త: సమిష్టి కృషితో రెడ్ల అభివృద్ధికి తాను పాటుపడతానని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో రెడ్డి సేవా సమితి మండల అధ్యక్షుడు కట్ట చిన్న జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రెడ్డి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సోదరులు సమిష్టి కృషితో మండల స్థాయిలో రెడ్డి భవనం నిర్మించుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. రెడ్డి సోదరులు మున్ముందు ఎన్నో సామాజిక సేవలు చేపడుతూ, వెనుకబడిన రెడ్డి సోదరులకు చేయూతనివ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధికంగా నిధులు సేకరించేందుకు సహకరించిన ప్రతి రెడ్డి సోదరులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డా.మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కసిరెడ్డి రామకృష్ణారెడ్డి, మండలరెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కట్టచిన్న జనార్ధన్‌రెడ్డి,మాజీ ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, మాజీసింగిల్‌విండో చైర్మన్, ప్రస్తుతం సింగిల్‌విండో డైరెక్టర్ మద్దు నరెం దర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కట్టసరితానంతరెడ్డి, యశోద ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ కొత్త చిన్నజంగిరెడ్డి, మండ టలంలోని వివిధ గ్రామాల రెడ్డి సోదరులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలి

మహిళలు వేధింపుల పై మౌనం వీడండి పోలీసు సహయం పొందాలి: భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శివాని

విద్యార్థులతో మాట్లాడుతున్న భరోసా కోఆర్డినేటర్ శివాని

గద్వాల, ఆగష్టు 29 ప్రభాతవార్త: విద్యార్థినిలు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలని, ఎలాంటి ఆకర్షణలకు గురి కావద్దని భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శివాని తెలిపారు. ఎలాంటి వేధింపులకు నిరాదరణకు గురైన బాధిత మహిళలు, బాలికలు మౌనం వీడినిర్భయంగా పోలీసులదృష్టికి లేదా భరోసా కేంద్రం దృష్టికి తీసుకొచ్చి వేధింపుల నుండి బయటపడాలని భరోసాకేంద్రం కోఆర్డినేటర్ శివాని అన్నారు. తెలంగాణ పోలీసు విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నడుపబడుతున్న భరోసా సెంటర్ బాధిత మహిళలకు అందిస్తున్నసేవల గురించి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాలమేరకు ఈరోజు గోనుపాడు కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు మంచిగా చదువుకోని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని అన్నారు.విద్య ప్రాముఖ్యత గురించి తెలియజేసి బాల్యవివాహాలు, మూడ నమ్మకాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. మహిళల హక్కులు సాధికారత, మొబైల్స్ వినియోగం దుర్వినియోగం గురించి తెలియజేశారు. యుక్తవయస్సులో వచ్చే ఆకర్షణలు వాటిని అధిగమించడంగురించి వివరించారు. మహిళా సాధికారత, తల్లిదండ్రుల ప్రాధాన్యత పోక్సో కేసుల నమోదు శిక్షల గురించి తెలియజేశారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి, అత్యవసర పరిస్థితులో వినియోగించే డయల్ 100 లేదా 1098 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం భరోసా కేంద్రం ద్వారా వేదింపులకు గురయ్యే బాధితులకు వైద్య, న్యాయపరమైన సహాయం పొందే విధానాన్ని వివరించారు. విద్యార్థినిలు ఏలాంటి వేదింపులకు గురైన వెంటనే డయల్ 100 లేదా భరోసా కేంద్రం నెంబర్ 6303923257కు పోన్‌చేసి సమాచారం అందించాలని వేధింపుల నుండి బయట పడాలని,బాదితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులుభరోసాసిబ్బందికీర్తి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

కొత్తకోట ఆగష్టు29 ప్రభాతవార్త: మండల పరిధిలోని పామాపురం గ్రామ జిల్లా ప్రాథమికొన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు వ్యవహారికి బాషా ఉద్యమ నాయకుడు గిడుగు రాంమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ రవి మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధి కోసం గిడుగు రాంమూర్తి పంతులు జన్మదినమైన ఆగష్టు 29న తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవారాయులు కీర్తించిన భాషతెలుగు అన్నారు. తెలుగు భాష తియ్యదనం తెలుగు జాతి గొప్పదనం తెలుసుకున్న వాళ్లకి తెలుగే ఒక మూల ధనం అంటూ సినీ కవుల పొగిడిన భాష మన తెలుగు భాష అని పేర్కొన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని, ఆయన అందించిన విశిష్ట సేవలను స్మరించారు. ఆధునిక తెలుగు భాషకు చాలా ప్రాచీన నేపథ్యం ఉందని, సాహిత్యం, కవిత్యం, సంగీతం ఇలా అన్ని కళల్లోనూ తెలుగు భాషకు ప్రాధాన్యం ఉందన్నారు. అందుకే ఎన్ని భాషలు నేర్చుకున్నా తల్లిభాషను మరవకూడదన్నారు. దేశంలో హిందీ, బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష మన తెలుగు భాష అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేద మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత

విద్యా సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి : సిగ్మా మేనేజింగ్ డైరెక్టర్ సి. దామోదర్‌రెడ్డి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తెల్కపల్లి,ఆగష్టు29 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు తామందిస్తున్న విద్యా సహకారాన్ని సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ ఫలితాలు పొందాలని సిగ్మా అడ్వాన్స్ సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ చీమర్ల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 తరగతి మెరిట్ విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ సౌజన్యంతో సిగ్మా అడ్వాన్స్ సిస్టం మేనేజింగ్ చీమర్ల దామోదర్‌రెడ్డి 2 నెలలకు సంబంధించి రూ.36 వేల నగదు పురస్కారాలను నిరుపేద మెరిల్ విద్యార్థులకు వారు అందజేశారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ మెరిట్ పారితోషికాన్ని గత 8 సంవత్సరాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందిస్తున్నామని దాతలు అందిస్తున్నసహాయ సహకారాలనుసద్వినియోగం చేసుకుని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు తమ తోడ్పాటును అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిఎల్ఆర్ విద్యా సంస్థ కరస్పాండెంట్ వి.రాజమహెందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మనోహర్‌రెడ్డి, పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే గేట్ జంక్షన్ పనుల పరిశీలన

గద్వాల ప్రతినిధి ఆగష్టు 29 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేట్ సమీపంలో రెండో వార్డు నందు జంక్షన్ డెవలప్మెంట్ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల పట్టణంలో ఎన్నడు, ఎప్పుడు, లేని విధంగా సెకండ్ రైల్వే గేట్ సమీపంలో నూతనంగా జంక్షన్ డెవలప్మెంట్ ఏర్పాటు కావడం చాలా సంతోషం హర్షం వ్యక్తం చేశారు. గద్వాల ప్రాంతానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు గద్వాలకు అడుగుపెట గానే ఆధునిక రకమైన ఎద్దులతో, రైతులతో కలిగి ఉన్న చిత్రము తో స్వాగతం పలికే విధంగా ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో రైతు దేశానికి వెన్నుముక లాంటివాడు కాబట్టి గద్వాలకు ముఖ ద్వారంలో ఏర్పాటు చేయడం జనిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా గద్వాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో గద్వాల పట్టణాన్ని మరింత అంగరంగ వైభవంగా సుందరంగా తీర్చిదిద్ది గద్వాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, సాయి శ్యామ్ రెడ్డి, నరహరి, శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 29 ప్రభాతవార్త: మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై అధికారులతో కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గురువారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే యాంట్రీడ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా ఎస్పీతో కలిసి అవగాహన సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు, రవానా, వినియోగం జరగకుండా అందరు కలిసికట్టుగాకృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. ఇది కేవలం ప్రభుత్వ యంత్రాంగాల బాధ్యత అని భావించకుండా సమాజంలోని వివిధ వర్గాల వారందరు మాదక ద్రవ్యాల నిరోధానికి తమవంతు తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైన మత్తు పదార్థాలు మాదాక ద్రవ్యాల రవాణా, వినియోగం, వాటితో ముడిపడిన కార్యకలాపాలను గమనిస్తే సంబంధిత అధికారులకు సమాచారమందించాలనికోరారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన చర్యల

ఉద్యోగులు వ్యాయామ క్రీడల్లో పాల్గొనాలి

ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలి
క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి కలెక్టర్ విజయేంద్రబోయి నివాళి

ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 29 ప్రభాతవార్త : ఉద్యోగులు ఎల్లప్పుడూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉండేందుకు వ్యాయామ క్రీడలలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు. హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పుర స్కరించుకుని గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం ఆవరణలో నిర్వ హించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం అవసరమని, ఇందుకుగాను ప్రతిరోజు వ్యాయామం చేయాలని, క్రీడల్లో పాల్గొనాలని, అలాగే నెలలో కనీసం ఒక్క సారైనా క్రీడల ద్వారా చైతన్యం పొందాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకోసం వ్యాయామం చేయడం,నడకను అలవాటు చేసుకోవాలని వీటిని ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలనిచెప్పారు. ముఖ్యంగా ప్రతి రోజు బ్యాడ్మింటన్, టెన్నిస్ వంటి ఆటలలో పాల్గొ నాలని, అప్పుడే మానసికంగా, శారీరకంగా సామర్థ్యా న్ని కలిగి ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా కార్య క్రమంలో పాల్గొన్న వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు,డిఆర్‌డిఓ నరసింహులు, కలెక్టర్, కార్యాలయ ఏఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను బహూకరించారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తేవాలి

◆ నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

నారాయణపేట టౌన్,ఆగష్టు 29 ప్రభాతవార్త: క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని స్థానిక ఎమ్మెల్యే పర్ణికరెడ్డి అన్నారు. క్రీడా దినోత్సవ సంబరాలు గురువారం స్థానిక మిని స్టేడియంలో హాకీ ధ్యాన్‌చంద్ పుట్టి నరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం ర్యాలీ నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూజా కార్యక్రమం అసిస్టెం ట్ కలెక్టర్ గరిమ నకుల చేతుల మీదుగా చేశారు. క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈఓ అబ్దుల్ ఘని, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, యువజన సంఘాల పుర ప్రముఖులు,పిడి,పీఈటి, ఉపాధ్యాయ, ఉపాధ్యా యినిలు, విద్యార్థులు పాల్గొని స్థానిక స్టేడియం నుండి నారాయణపేట వీధుల వెంబడి ర్యాలీని నిర్వ హించి క్రీడా ఆవశ్యకతను స్లోగన్ల రూపంలో తెలి పారు. క్రీడా దినోత్సవం సందర్భంగా ఆటపోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులను ఎమ్మెల్యే పర్ణికరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఆటల ఆవశ్యతక వాటివల్ల ఉపయోగాలు, భవిష్యత్తులో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. డివైఎస్ఓ వెంకటేష్, క్రీడల వల్లనే విద్యార్థుల ఆరోగ్యం బాగుంటుందని క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలని ప్రతి వ్యక్తి ఏదో ఒక క్రీడలు అలవర్చుకుని రోజు ప్రాక్టీస్ చేయాలని శారీరకంగాను, మానసికంగా ధృడంగా తయారవుతా రన్నారు. ఈ అకాడమి సంవత్సరంలో జాతీయ స్థాయిలో పేట నుండి 41 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. వారిలో 8 బంగారు, ఆరు రజతం, 4 బ్రైన్జ్ పతకాలు సాధించారు. ముమ్ముందు జిల్లా నుంచి ఎక్కువసంఖ్యలో విద్యార్థులు, యువకులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని ఈ జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

◆ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట టౌన్,ఆగష్టు 29 ప్రభాతవార్త : విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం ఉదయం పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్, పిఎస్ఓలకు అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్‌హక్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ వారితో మాట్లాడారు. విధి నిర్వహణలో ఏమైనా సమ స్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. పిఎస్ఓలు ప్రజా ప్రతినిధుల రక్షణార్థం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తన పరిసరాలపై అవగాహన కలిగి ఉండి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల నిఘా ఉంచాలని సూచించారు. విధి నిర్వహణలో నీట్ టర్నౌట్ కలిగి ఉండి, మర్యాదగా సౌమ్యంగా ఉండాల ని సూచించారు.ఆయుధాలు ఉపయోగించే సమయం లో తగిన జాగ్రత్తలు పాటించాలని వాటిపై పట్టు కలిగి ఉండాలని సూచించారు.

విధుల్లో ఉన్నప్పుడు విఐపిని వదిలి ఉండరాదని సెల్‌ఫక్షన్ మాట్లాడుతూ ఉండరాదని సూచించారు.పిఎస్ఓలకు నెలకు ఒకసారి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించాలని, అధునాతన ఆయు ధాలపై నిరంతరం శిక్షణ ఇవ్వాలని, ఫిజికల్ ఫిట్‌నెస్ ట్రైనింగ్ ఇవ్వాలని, ప్రతి ఒక్కరు ఫిజికల్ ఫిట్‌నెస్ కలిగి ఉండాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, పిఎస్ఓతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి

కొత్తకోట ఆగష్టు 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చినఎన్నికల హామీని నిలబెట్టు కోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు డిమాండ్ చేశారు. గురువారం కొత్తకోట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రుణమాఫీ అయినా రైతులకు కొత్త రుణాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 567 జీఓను సవరించాలని రేషన్ కార్డు లేకుండానే రుణమాఫీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ మూడు విడుతలుగా ఇచ్చినప్పటికి కేవలం 45 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొబ్బలి నిక్సన్, వెంకట్ రాములు, కమిటీ నాయకులు కే వెంకటయ్య, చెన్నయ్య, నరసింహ, పెద్ద గొల్ల కురుమన్న, వెంకటేశవ, డి కురుమన్న, తోక కృష్ణయ్య, కానయపల్లి వెంకటేశు, బాలయ్య, శివ, నాగన్న, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

కల్వకుర్తి, ఆగష్టు 29 ప్రభాతవార్త: ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, కామినేని ఆసుపత్రి మరియు లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి సౌజన్యంతో కల్వకుర్తి పూర్వపు నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన ల్ వ్యాధులు గ్రామాల్లో అధికంగా వ్యాపించి ప్రజలు రోగాల భారిన పడుతున్న దృష్ట్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తు న్నట్లు తెలిపారు.శిబిరంలో 216 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్,బీపీ,షుగర్,జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల భారిన వారికి ఉచితంగా మందుల ను ఉప్పల వెంకటేష్ అందించారు. కార్యక్రమం లో వైద్యులుడాక్టర్ అకిల్,అనిల్,కామినేని ఆసుపత్రి వైద్యులు, నాయకులు సువర్ణ, జనార్ధన్‌రెడ్డి, సరోత్తంరెడ్డి, బాలకు మార్‌గౌడ్,గిరి, బ్రహ్మచారి,శేఖర్, తిరుపతిరెడ్డి, మధు,మల్లేష్, పర్వతాలుయాదవ్, తదితరులు ఉన్నారు.

ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

నారాయణపేట టౌన్,ఆగష్టు29 ప్రభాతవార్త : పట్టణం లోని హాజిఖాన్‌పేట కుర్వగేరికి చెందిన కుర్వ లింగప్పకు గురువారం పివిఆర్ భవన్‌లో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ఎల్ఓసి అందజేశారు. బాధితుడు గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగిపోవడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందగ, ఆసుపత్రి డాక్టర్ ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవడంతో బాధితుడు ప్రభుత్వం నుండి తనను ఆదుకోవాలని ఎమ్మెల్యేను కోరడంతో ఆపరేషన్‌కు అయ్యే ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 75 వేలు ఎమ్మెల్యే ఇప్పించారు. అందుకు సంబంధించిన ఆర్డర్ కాపీని ఎమ్మెల్యే బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్‌గందె అనసూయ చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, సీనియర్ నాయకులుబండి, వేణుగోపాల్, జి.సుధాకర్, సతీష్‌గౌడ్, కౌన్సిలర్ మహేష్, మాజీ కౌన్సిలర్లు వినోద్, మారుతి, రమేష్ పాల్గొన్నారు.

పండగలా బిజెపి సభ్యత్వం చేయాలి

నారాయణపేట టౌన్,ఆగష్టు 29 ప్రభాతవార్త : నారాయణపేట మండలంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో ఒక పండ గలా నిర్వహించి అందరిని ఆకట్టుకోవాలని బిజెపి జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కెంచె శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం నారాయణపేట పార్టీ కార్యాలయంలో జరిగిన మండల బిజెపి సమావేశంలో వారు మాట్లాడుతూ గతం కంటే సభ్యత్వ సంఖ్యను పెంచాలన్నారు. మండల కమిటి సభ్యత్వ కమిటీలు పూర్తి స్థాయిలో పని చేయాలని కోరారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్య క్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సాయిబన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాలిరెడ్డి,నాగిరెడ్డి,నారాయణరెడ్డి, కొంగారి రాములు, సిద్ధప్ప, శివప్ప, కార్తీక్ పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలని వినతి

కొత్తకోట ఆగష్టు 29 ప్రభాతవార్త: రుణమాఫీ కానీ రైతులకు ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయాల ని సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మదనా పురం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ వ్యాప్త నిరసనలో భాగంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, మదనపూర్ మండల కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేని పోస్టులో రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ రైతులకు 18వేల కోట్ల రూపాయలుమాత్రమే రుణ మాఫీ చేయడం ఇంకా 12 వేలకోట్ల రూపాయలు రైతుల రుణమాఫీకి పెండింగ్ ఉన్నాయని, రుణమాఫీ లిస్టులోలేని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అమరచింత యూనియన్‌బ్యాంకులు 7800 అకౌంట్లో రైతుల పేర్లు రునమాఫీ కోసం పంపిస్తే ఇప్పటికి3000 అకౌంట్లో రైతులకు మాత్రమే రుణ మాఫీ కాలేదు వెంటనే రైతులకు బడ్జెట్ విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బలి నిక్సన్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రానున్న నెల రోజులు అప్రమత్తంగా ఉండాలి

◆ మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి
◆ సీజనల్ వ్యాధులు, డ్రైడే పై విడియో కాన్ఫరెన్స్

విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 29 ప్రభాతవార్త: రానున్న ఒకటిన్నర నెలలపాటు వైద్య ఆరోగ్యశాఖతో పాటు, మున్సి పల్, పంచాయతీ శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి సీజనల్ వ్యాధులు డ్రైడేపై విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిన చోట గడ్డి కత్తిరించే యంత్రం ద్వారా వాటిని తొలగించాలని, శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని, శుక్రవారం మాత్రమే కాకుండా ప్రతిరోజు డ్రైడే నిర్వహించాలని ప్రజలకు నీరు నిల్వ ఉండడం వల్ల కలిగే నష్టాలు, దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని అన్నారు. ఫ్రైడే డ్రేడే కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు, ప్రత్యేక అధికా రులు పర్యవేక్షించాలని, అదేవిధంగా గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. దోమలు ఎక్కువగా వచ్చేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ఫాగింగ్ ఎక్కువగా చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు కవర్ చేయాలని తెలిపారు. ఎవరైనా సీజనల్ వ్యాధుల బారిన పడితే తక్షణమే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులకు వెళ్లాలని, ఆసుపత్రిలో అన్ని మందులు, బెడ్లు సిద్ధంగా ఉన్నాయని, మందులకు ఎలాంటి కొరత లేదని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె డెంగ్యూ, ఇతర జ్వరాలపై సమీక్షించారు. జ్వరాలపై నివేదిక రూపొందించాలని ఆమె ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పద్మశ్రీ, జిల్లా మలేరియా అధికారి భాస్కర్‌నాయక్, డా. శశికాంత్, డా. రఫీ, మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, భూత్పూర్, జడ్చర్ల మున్సిపల్‌కమిషనర్లు, జిల్లాపంచాయతీ అధికారి పార్థసారథి, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

◆ మహబూబ్‌నగర్ డీఈఓ రవిందర్

ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీఈఓ రవిందర్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 29 ప్రభాతవార్త : మూడు రోజులు వరుసగా పాఠశాలకు రాని విద్యార్థులను సరిగా పాఠశాలకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి వారు ప్రతిరోజు పాఠశాలకు హాజర య్యేలా చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ సూచించారు. బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, సిఎంఓ బాలుయాదవ్ బైకానితో ఆకస్మికంగా సందర్శించారు. ప్రార్థన కు హాజరై, విద్యార్థుల హాజరు శాతాన్ని ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. విద్యా ప్రమాణాలు పెంచాలని తరగతుల వారిగా కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించే దిశగా విద్యాబోధన చేయా లని సూచించారు.పాఠశాల ప్రార్థన సమయంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం, వ్యవహారిక భాషా దినోత్సవ కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి హెడ్ మాస్టర్ ఇబ్రహీం, సునిల్‌కుమార్, గోపాల్, యుగందర్, శంకర్ బాబు, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల వేడుకలు

బోనాల వేడుకల్లో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి

వెల్దండ, ఆగష్టు 29 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని దేవాలయాలను సర్వంగ సుందరంగా విద్యుద్దీపాలు, పచ్చని తోరణాలు, పుష్పాలతో శోభయామనంగా అలంకరించి గ్రామ దేవతలకు అభిషేకలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. సాయంత్రం మొదటగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్కారు బోనంతో మొదలుకొని మహిళలు బోనం కుండలతో ఆయా దేవాలయాలకు బ్యాండ్ మేళాలు, పోతురాజుల నృత్యాల చేసు కుంటూ అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి, గ్రామ నాయకులు విజయేందర్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, క్యాసారపు వెంకటయ్య, భయ్య మల్లయ్య, రాజేందర్‌రెడ్డి, జంగిలి యాదగిరి, ఎర్ర శ్రీను, మంగళగిరి శ్రీను, కృష్ణ ముదిరాజ్, పుల్లయ్య, దేవేందర్, రంగయ్య తదితరులు ఉన్నారు.

పదవీ విరమణ ఉద్యోగులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

◆ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 29 ప్రభాతవార్త: విధి నిర్వహణలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు తమ శేష జీవితాన్ని సేవా కార్యక్రమాల్లో గడపాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కోరారు. గురువారం నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యులుగా పనిచేసి పదవి విరమణ పొందిన రాములునాయక్ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు. విధినిర్వహణలో నిత్యం సతమ తమై పదవివిరమణ తర్వాత చేపట్టే సేవ సామాజిక కార్యక్ర మాలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలుస్తాయని వివరిం చారు. అనేక మంది రాజకీయ నాయకులు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల గుండెల్లో నిలిచి రాజకీయాల్లో రాణించారని గుర్తు చేశారు. కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, నాయకులు ఉన్నారు.

రైతు కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

◆ డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

ఉప్పునుంతల,ఆగష్టు 29 ప్రభాతవార్త: రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో బ్యాంకురుణం పొంది సకాలంలో చెల్లిస్తూ రోడ్డు ప్రమాదానికి గురైన రైతు కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యు లు డా.మల్లురవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణలు పాల్గొని రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లు రుణాలు పొంది సకాలంలో చెల్లించి బ్యాంకు అందించే సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, సంఘ సీఈఓ కొత్త రవిందర్‌రావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

◆ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలో రాణించాలి : జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 29 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాలుర కళాశాల వసతి గృహాన్ని గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ బదా వత్ సంతోష్ అకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం విద్యార్థులతో కలెక్టర్ వసతులు, భోజనంపై ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. భోజనం మెను ప్రకారం అందజేయడం జరుగుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఇంటర్, డిగ్రీలో ఉత్తీర్ణత శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పి స్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ప్రతి రోజుఅల్పాహారం,మధ్యాహ్న భోజనం, సాయం త్రం స్నాక్స్, రాత్రి భోజనం రోజు వారీగా అందించే వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు. పరిసరా లను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు.తాగునీరు, మరుగుదొడ్లు సదుపాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్యప రమైన సమస్యలు తలెత్తకుండా విద్యార్థులకు అందించే భోజనాన్ని మెను ప్రకారంగా అందజేయా లని వార్డెన్ ఆదేశించారు. వారం రోజుల తర్వాత వసతి గృహాన్ని మళ్ళీ సందర్శిస్తానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి రామ్‌లాల్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్‌పెక్టర్‌పై విచారణ

జడీ సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 29 ప్రభాతవార్త : గురువారం జడ్చర్ల మున్సిపల్ కమిషన్ సొంటే రాజయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నగేష్‌పై జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి విచారించారు. అనంతరం కార్మికులతో రాతపూర్వకంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు పలు విషయాలను విచారణ అధికార దృష్టికి తెచ్చారు. ప్రధానంగా కమిషనర్ రాజయ్య ఏకపక్షంగా కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని, యూనియన్ నాయకుడిని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశానని, పదిమంది కార్మి కులను కూడా క్రమశిక్షణ చర్యల కింద తొలగించానని బెదిరిస్తున్నాడని సానిటరీ ఇన్స్‌పెక్టర్ నాగేష్ అసభ్యం గా మహిళా కార్మికులపై అమానుషంగా మాట్లాడు తున్నాడని, అసభ్య పదజాలాలతో ఒసేయ్, ఒరేయ్ అంటూ దుర్భాషలాడుతున్నాడని, సెలవులు ఇవ్వడం లేదని వాపోయారు. చనిపోయినా, పెళ్లిళ్లు ఉన్నా, పేరంటాలున్నా సెలవులు ఇవ్వకుండా మీకు సెలవులే లేవని బెదిరిస్తున్నాడని, విధుల్లో నుండి తొలగిస్తానని వేధిస్తున్నాడని విచారణ కమిటి ముందు వారి బాధలు వ్యక్తం చేశ్శారు. పిఎఫ్ డబ్బులు వారి ఖాతా ల్లో వేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, మహబూబ్‌నగర్, వనపర్తి, భూత్పుర్ మాదిరిగా ఒక పూట ఎనిమిది గంటల పనిని అమలు చేయకుండా, రెండు పూటలా పనివిధానం వల్ల నాలుగుసార్లు ఇంటికి పోయి విధులకు రావడం వల్ల రోజుకు రూ. 100లు ఒక కార్మికుడికి నెలకు రూ. 3 వేలు ఖర్చవు తుందని, ఒకపూట పని విధానం ప్రవేశపెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. మహిళా కార్మికుల పట్ల అస భ్యంగా ప్రవర్తించడమే కాకుండా ప్రకృతి ధర్మం ప్రకారం మెన్స్ వచ్చిన, డెలివరీ అయిన, బాలిం తలైనా సెలవులు ఇవ్వడం లేదని వారు తెలిపారు. పండగ సెలవులు, జాతీయ సెలవులు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుపోతానని విచారణ అధికారి జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, సిసి రవికుమార్‌లకు యూ నియన్‌నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి నల్ల వెల్లి కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్, మున్సిపల్ యూనియన్ నాయ కులు కృష్ణ, మహ